## చిరు వ్యాపారులకు రక్షణ వలయంగా

# ఉచితంగా గొడుగు పంపిణీ

### లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో



**తెలంగాణ :** అశ్వాపురం మండల కేంద్రంలో అరటి పండ్ల చిరు వ్యాపారం చేస్తున్న భూక్య రమేష్ దంపతులకు ఎండ వానల నుండి, రక్షణ, వలయంగా, ఉండేటందుకు, మంగళవారం లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్, ప్రెసిడెంట్ ఆర్ఎంపి వైద్యులు, బి వి వి, సత్య నారాయణ, అరటి పండ్ల వ్యాపారం చేస్తున్న రమేష్ కు గొడుగును ఉచితంగా పంపిణీ చేశారు. చిరు వ్యా పారం చేసుకుని జీవనం సాగిస్తున్న తనకు, లయన్స్ క్లబ్ సేవలు అందించడంతో భూక్య రమేష్, వారికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ మండలంలో, లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలు, ఎంతో అభినందనీయమని వారు చేపట్టిన సేవలు అనేకమంది పేదవారికి సహాయ సహకారాలు అందించే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్ గుర్రం నాగేశ్వరరావు ట్రెజరర్ మరియు మణుగూరు జోన్ చైర్మన్ లయన్ ఎం జె ఎఫ్ సత్య ప్రకాష్, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీ పార్క్ రక్షణకై హైడ్రా ను కలిసిన ఎల్. బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**తెలంగాణ :** ఎల్.బి.నగర్ నియోజకవర్గ బైరామల్ గూడలోని ఎస్.వి.కాలనీ (శ్రీ వెంకటేశ్వర కాలనీ) పబ్లిక్ పార్కును ఆక్రమణల నుండి రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎల్. బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.వి. కాల నీవాసులు హైడ్రా కమీషనర్ శ్రీ.రంగనాథ్ ని కార్యాలయంలో కలవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇట్టి పార్క్ అభివృద్ధి కోసం దాదాపు 12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అని అట్టి పార్కుల్లో వాకింగ్ ట్రాక్, అందమైన మొక్కలు నాటించడం జరిగింది అని తెలిపారు.అనంతరం అట్టి పార్కు నందు అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్న నేపథ్యంలో అట్టి నిర్మాణాలను తొలగించి పార్కును పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేయాలని కోరారు.అలాగే అందులో ఒక రేకుల షెడ్డు అక్రమంగా నిర్మించడం జరిగింది తెలిపారు.కావున అట్టి రేకుల షెడ్డుని తొలగించాలని కోరారు.అనంతరం కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతు తప్పకుండ రెండు రోజుల్లో మా యొక్క సిబ్బందిని పంపించి మీ యొక్క పార్క్ ఆక్రమణల నుండి విడిపించి కాలనీవాసులకు పార్క్ అందుబాటులోకీ తీసుకొస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి,కాలనీ అధ్యక్షులు అమృత రెడ్డి,ఉపాధక్షులు బాలస్వామి,కోశాధికారి అనంతరెడ్డి,గౌరవ సలహాదారులు విశ్వనాధం,ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,సభ్యులు శ్రీనివాస్,రాజేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడు యంగలి గోపి గౌడ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

**తెలంగాణ :** నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు యంగలి గోపి గౌడ్ తన జన్మదినం, తాను చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థిగా విద్యార్థులందరికీ నోటుబుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాచకొండ నాగమ్మ అంజయ్య మాట్లాడుతూ జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు దూరంగా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థిగా తాను విద్యను అభ్యసించిన పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించడం ద్వారా యంగలి గోపి గౌడ్ సామాజిక బాధ్యతను చాటుకున్నారని కొని యాడారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచకొండ నాగమ్మ అంజయ్య, మాజీ ఎంపీపీ రాచకొండ యాదగిరి గౌడ్ , గ్రామ ఉపసర్పంచ్ చిత్తలూరి జానయ్య గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ గుండగోని శేషు గౌడ్, సీనియర్ నాయకులు బాలయ్య గారు, గౌడ విద్యార్థి సంఘం సెక్రటరీ అభిరామ్ గౌడ్, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు యంగలి గోపి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

## బాలాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీరాములు



**పిడికిలి/మహేశ్వరం, జులై 21:** జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ బాలాపూర్ 62వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్.శ్రీరాములు నియమితులైనారు. పలు డివిజన్లకు అధ్యక్షులుగా నియమిస్తూ.. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. బాలాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమితులైన శ్రీరాములు మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం నా సేవలను గుర్తించి నాకు అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు, అందుకు సహాయ సహకారాలు అందించిన స్థానిక నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. డివిజన్ అధ్యక్షుడిగా నాపై మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ నాయకత్వం సూచనలు సలహాల మేరకు బాలాపూర్ డివిజన్ ప్రతి కాంగ్రెస్ నాయకుని సహకారంతో పార్టీ బలోపేతం కోసం తగిన కృషి చేస్తానని అన్నారు.

# డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నల్లంకి ధనరాజ్ గౌడ్



**పీడికిలి/ఎల్బీనగర్ :** డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్లంకి ధనరాజ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జారీ చేసిన నియామక పత్రాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ కేఎల్ఆర్, పిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ధనరాజ్ గౌడ్ మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తానని వెల్లడించారు. డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, క్రియాశీలక కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి నిర్ణయాలతో పార్టీ బలోపితానికి కృషి చేస్తానని ధన్ రాజ్ గౌడ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఇన్చార్జ్ కే ఎల్ ఆర్, పిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి లకు ధనరాజ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రాచలంలో ఘనంగా విశ్వ కోయ గోండు భాష దినోత్సవ వేడుకలు

### కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ పూనెం కృష్ణ

**తెలంగాణ :** భద్రాచలం పట్టణ కేంద్రంలో ఘనంగా విశ్వ కోయ మరియు గోండు భాష దినోత్సవ వేడుకలు, విశ్వ,కోయ ,ఆదివాసి భాషలు, సంస్కృతి పరిరక్షణే లక్ష్యంగా భద్రాచలం ఆదివాసి సమితి, బి ఏ ఎస్,ఆధ్వర్యంలో మంగళవారం, విశ్వ, కోయ-- గోండు భాష దినోత్సవం,ను,భద్రాచలం, గ్రామ పంచాయతీ ,కార్యాలయంలో,ఘనంగా,నిర్వహించారు.”మా భాష - మా సంస్కృతి - మా గుర్తింపు”, “భాష రక్షణయే జాతి రక్షణ” అనే నినాదాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆదివాసి భాషల పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ సభ, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో యువకులు డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాలతో ఆకట్టుకోగా, కోయ - గోండు భాషల గొప్పతనాన్ని ప్రతిబింబించే సందేశాలు, అందించారు. కార్యక్రమానికి భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ, సర్పంచ్, పూనెం, కృష్ణ, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యా లయంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్,పూనెం,కృష్ణ,కోయ - గోండు, భాషలు, దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, తెలిపి, అనంతరం




ఆయన,మాట్లాడుతూ, విశ్వ కోయ, గోండు భాషలు మాట్లాడే ఆదివాసిలు సమాజానికి,జీవనాధారం, వారసత్వ, సంపద,అని, పేర్కొంటూ. ఆదివాసీలు ప్రతిరోజు మన భాషలో ఇంట్లో పిల్లలతో మాట్లాడే విధంగా అలవర్చుకోవాలని ప్రతి,ఇంటిలో, ఆదివాసి, ల,మాతృభాష,ను మాట్లాడే, అలవాటు నేర్చుకునే విధంగా పెంపొందించాలని భావితరాలకు, భాష,సంస్కృతిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, ఆదివాసి నాయకులు, మాట్లాడుతూ ప్రపంచీకరణ ప్రభావంతో ఆదివాసి భాషలు అంతరించే ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదివాసి భాషలకు తగిన ప్రాధాన్యం కల్పించి, పాఠశాలల్లో కోయ--గోండు భాషలను బోధించే చర్యలు తీసుకోవాలని, భాషలపై పరిశోధనలు, పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. “భాష రక్షణయే జాతి రక్షణ” అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం సీనియర్ న్యాయవాది పాయం రవివర్మ, ముర్ల రమేష్, తెల్లం రమణయ్య, మోకాలు వెంకటేశ్వర్లు, ఈసాల కృష్ణ, కొరసా రవి, కొరస చిట్టిబాబు దొర, పాండూరి హేమంత్తో పాటు భద్రాచలం ఆదివాసి సమితి బి ఏ ఎస్, సభ్యులు, ఆదివాసి పెద్దలు, అందరూ ఈ కార్యక్రమం ముగింపులో కోయ - గోండు భాషలను ప్రతి కుటుంబంలో మాట్లాడాలని, భావితరాలకు మాతృభాషను అందించాలని, ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, సర్పంచ్ పూనెం కృష్ణ, అధ్యక్షతన ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాల్గొన్న అతిథులకు, ప్రజాప్రతినిధులకు భద్రాచలం ఆదివాసి సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిట్ట రాజు, కారం దుర్గారావు, తాటి ఉదయ్, వార్డు సభ్యురాలు సున్నం ఈశ్వరమ్మ సున్నం భూలక్ష్మి యిరప అనసూయ కారం సుజాత, పట్టణ ఆదివాసి సంఘాల నాయకులు, మరియు గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ డివిజన్ లో ఎస్ఐఆర్ పై విస్తృత స్థాయి సమావేశం

**పిడికిలి/మహేశ్వరం జులై21 :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జిహెచ్ఎంసి బడంగ్ పేట సర్కిల్ బాలాపూర్ డివిజన్ మల్లాపూర్ లోని వైఎఆర్ కన్వెన్షన్ హాల్ లో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. మంగళవారం ఎస్ఐఆర్ పై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రోగ్రామ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ ఎస్ఐఆర్ ప్రోగ్రామ్ పరిశీలకులు ఏల్మెటి అమరేందర్ రెడ్డి, బాలాపూర్ డివిజన్ ఎస్ఐఆర్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ సురేష్ రెడ్డి హాజరై, బాలాపూర్ డివిజన్‌కు చెందిన 13 మంది బిఎల్ఏలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఎస్ఐఆర్ ప్రోగ్రామ్ యొక్క విధివిధానాలను వారికి కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఎల్ఏల పనితీరును ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, పార్టీ పరంగా వారికి పూర్తి సహకారాన్ని అందిస్తామని, ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంచార్జ్ సురేష్ రెడ్డి ప్రతీ బిఎల్ఏతో వ్యక్తిగతంగా మాట్లాడి మాట్లాడారు. రేపటి నుంచే డివిజన్ వ్యాప్తంగా ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలాపూర్ డివిజన్ ప్రెసిడెంట్‌గా నూతనంగా నియమితులైన నీరుడు శ్రీరాములును నాయకులు శాలువాతో సత్కరించి, శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, కార్పొరేటర్ బాలు నాయక్, శివాలయం డైరెక్టర్ పగడాల ఉమేష్ పాల్గొన్నారు.వంగేటి మధుసూదన్ రెడ్డి, గొరిగే శ్రీశైలం, రావుల లింగం, కొండా శ్రీధర్ రెడ్డి, గుండ్ల కొమురయ్య, మేకల కిరణ్, గోల్కొండ రాజు, మేకల మహేందర్, చింతపట్ల పవన్ కుమార్, గుండుజు వెంకట చారి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, రాజు నాయక్, చింతకింది భాను, బోదాస్ రాఘవేంద్ర, తడకల నితీష్ తదితరులు పాల్గొన్నారు.



# యువతను కబళిస్తున్న డ్రగ్స్ మాయాజాలం

### ఒక్కసారి అలవాటైతే... జీవితమే అంధకారం

### వ్యక్తిత్వ వికాస నిపుణులు గిలకత్తుల హరికృష్ణ

**తెలంగాణ :** ఒకప్పుడు మాదకద్రవ్యాల వినియోగం కొద్ది ప్రాంతాలకే పరిమితమనే అభిప్రాయం ఉండేది. కానీ నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నగరాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, పబ్‌లు, పార్టీలు, సోషల్ మీడియా వేదికలు... ఇలా అనేక మార్గాల ద్వారా డ్రగ్స్ యువతకు చేరువవు తున్నాయి. క్షణిక ఆనందం, ఒత్తిడి నుంచి ఉపశమనం, స్నేహితుల ఒత్తిడి, కొత్త అనుభవం కోసం చేసే ప్రయత్నం వంటి కారణాలతో చాలామంది యువకులు డ్రగ్స్ వైపు ఆకర్షితులవు తున్నారు. అయితే ఆ ఒక్క








నిర్ణయం వారి భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తోంది. మాదకద్రవ్యాలు మొదట్లో ఉత్సాహాన్ని, తాత్కాలిక ఆనందాన్ని కలిగించినా, క్రమంగా అవి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం, కుటుంబ సభ్యులతో విభేదాలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల వైపు మళ్లే ప్రమాదం వంటి అనేక సమస్యలు వెంటాడతాయి. కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోగా, మరికొందరు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా కూడా సమాజానికి పెద్ద సవాలుగా మారింది. అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ముఠాలు కొత్త కొత్త మార్గాల్లో మాదకద్రవ్యాలను సరఫరా చేయ దానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు, మాదకద్రవ్య నిరోధక సంస్థలు తరచూ దాడులు నిర్వహిస్తూ భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటున్నాయి. అయినప్పటికీ సరఫరాను పూర్తిగా అరి కట్టేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరం. నిపుణుల అభి ప్రాయం ప్రకారం, కుటుంబ సభ్యులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి. అకస్మాత్తుగా ఒంటరిగా ఉండటం, డబ్బు కోసం పదేపదే అడగడం, చదువులో వెనుకబడటం, నిద్రలేమి, కోపం పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా కౌన్సెలింగ్, వైద్య సహాయం అందించాలి. పాఠశాలలు, కళాశాలల్లో కూడా డ్రగ్స్ దుష్పరి ణామా లపై నిరంతర అవగాహన కార్య క్రమాలు నిర్వహించడం అవసరం. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నిర్మించ వచ్చు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలి. క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలు, కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు, స్నేహితుల ఎంపికలో జాగ్రత్త వంటి అంశాలు డ్రగ్స్ బారిన పడకుండా కాపాడగలవని నిపుణులు సూచిస్తున్నారు.

#### గుర్తుంచుకోవాల్సిన అంశాలు

డ్రగ్స్‌కు ‘ఒక్కసారి’ అనే మాట ఉండదు; అలవాటుగా మారే ప్రమాదం ఎక్కువ.స్నేహితుల ఒత్తిడికి లొంగకుండా స్పష్టంగా ‘వద్దు’ అని చెప్పాలి.అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.మాదకద్రవ్యాలకు బానిసైన వారికి విమర్శల కంటే చికిత్స, కౌన్సెలింగ్ అవసరం. డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే ఆరోగ్యకరమైన, విజయవంతమైన జీవితానికి మొదటి అడుగు. డ్రగ్స్‌కు ‘నో’ చెప్పండి... జీవితానికి ‘యెస్’ చెప్పండి.

# ఎస్.వి. కాలనీ పబ్లిక్ పార్కును ఆక్రమణల నుంచి రక్షించాలని

## హైడ్రా కమిషనర్‌ను కలిసిన ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**తెలంగాణ :** బైరామల్ గూడలోని ఎస్.వి.కాలనీ (శ్రీ వెంకటేశ్వర కాలనీ) పబ్లిక్ పార్కును ఆక్రమణల నుండి రక్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎల్. బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.వి.కాలనీవాసులు హైడ్రా కమీషనర్ శ్రీ.రంగనాథ్ గారిని వారి కార్యాలయంలో కలవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో ఇట్టి పార్క్ అభివృద్ధి కోసం దాదాపు 12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అని అట్టి పార్కుల్లో వాకింగ్ ట్రాక్ మరియు అందమైన మొక్కలు నాటించడం జరిగింది అని తెలిపారు. అనంతరం అట్టి పార్కు నందు అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్న నేపథ్యంలో అట్టి నిర్మాణాలను తొలగించి పార్కును పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేయాలని కోరారు.అలాగే అందులో ఒక రేకుల షెడ్డు అక్రమంగా నిర్మించడం జరిగింది తెలిపారు. కావున అట్టి రేకుల షెడ్డుని తొలగించాలని కోరారు. అనంతరం కమీషనర్ రంగనాథ్



గారు మాట్లాడుతు తప్పకుండ రెండు రోజుల్లో మా యొక్క సిబ్బందిని పంపించి మీ యొక్క పార్క్ ఆక్రమణల నుండి విడిపించి కాలనీవాసులకు పార్క్ అందుబాటులోకీ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి,కాలనీ అధ్యక్షులు అమృత రెడ్డి,ఉపాధక్షులు బాలస్వామి, కోశాధికారి అనంతరెడ్డి, గౌరవ సలహాదారులు విశ్వనాధం, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడలో యస్.ఐ.ఆర్ సమీక్ష సమావేశం విజయవంతం



**తెలంగాణ :** ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాదర్గుల్ డివిజన్ బి.ఎల్.ఓ ఇన్చార్జి శ్రీ జ్ఞానేశ్వర్ యాదవ్ హాజరై యస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు సమర్థవంతంగా పూర్తి చేయడానికి బి.ఎల్.ఎ లు, బి.ఎల్.ఓ లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, బూత్ స్థాయిలో పనిచేస్తున్న ప్రతి బి.ఎల్.ఎ తమ పరిధిలోని ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందాయా లేదా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని అన్నారు. యస్.ఐ.ఆర్ కార్యక్రమం పూర్తి చేసేందుకు ఇంకా కేవలం 13 రోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున, బి.ఎల్.ఓ లతో సమన్వయం చేసుకుని ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్లతో ఫారాలు త్వరితగతిన పూర్తి చేయించి, వాటిని సంబంధిత బి.ఎల్.ఓలకు తిరిగి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటు హక్కు అం దేలా చూడటం, అనర్హ ఓట్లను గుర్తించి తొలగించడం, పారదర్శకమైన మరియు విశ్వసనీయమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమే యస్.ఐ.ఆర్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రతి బి.ఎల్.ఎ బాధ్యతాయుతంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాదర్గుల్ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, పుట్టగల జగన్, దిండు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మి నరసమ్మ, ఐలమ్మ, పుట్టగల భాస్కర్, బాలాపూర్ మండల అధ్యక్షులు రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొని, యస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

